ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 160
సంచిక : 279
పేజీలు : 3

శనివారం 20 జూన్, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## వాహనాలు ఆకస్మికంగా తనిఖీ

**టీ మీడియా, జూన్19, ములుగు బ్యూరో :**



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గ్రామ శివారులో శివాలయం వద్ద ఎస్సై తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. వాహన దారులు వాహన పత్రాలు కల్గి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలు నడుటకు ఇవ్వరాదని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపారాదని హెచ్చరిక చేశారు. ఆటోలో పరిమితికి మించి ఎక్కించ వద్దని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని చూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సివిల్ సిబ్బంది, సీఆర్పీ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడి వాహనాల పై అధికారుల మౌనం

## నిబంధనలకు విరుద్ధంగా చిన్నారుల రవాణా

- ఇన్సూరెన్స్, ట్యాక్స్ చెల్లింపు లేకుండానే రాకపోకలు
- మారుతి, ఓమ్నీ, మెటాడోర్ వ్యాన్లు



**టిమీడియా, జూన్ 19, ఖమ్మం సిటీబ్యూరో :**

ఇప్పటికే విద్యార్థుల ఫీజులు మార్మోగుతున్న తరుణంలో.. ఇప్పుడు ఆ పిల్లలను స్కూల్, ఇంటికి చేర్చడానికి అయ్యే ఖర్చు సైతం ఏడాది ఫీజులో సగం వరకు ఉంటుందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది వాహన సంఘాల నాయకులు సిండికేట్‌గా ఏర్పడి పలు ప్రాంతాలను పంచుకున్నారు. ఆ లెక్కన ఆ ఏరియాలోని పిల్లలను విద్యా సంస్థలకు తరలించాలంటే వాళ్లు చెప్పిన సంబంధిత వాహనాలే ఎక్కాల్సి ఉంటుంది. అంతేకాదు ఆర్టీఏ నిబంధనలకు విరుద్ధంగా ఆ వాహనాలను నడిపిస్తుండటంపై అధికారులు మౌనం పాటిస్తుండటం విమర్శలకు తావిస్తున్నది.మోటార్ వాహన నిబంధనలు తమకేం వర్తించవు అన్నట్టుగా నగరంలో మారుతి వ్యాన్లు, మెటాడోర్ వ్యాన్లు విద్యార్థులను ఎక్కించుకొని పరుగులు తీస్తున్నాయి. విద్యార్థుల భద్రత దృష్ట్యా విద్యాసంస్థలు నిర్వహించే బస్సులకు మోటార్ వాహన చట్టంలో పలు నిబంధనలు చేశారు. వాటికి విరుద్ధంగా వ్యాన్లు ఎలాంటి అనుమతులు లేకున్నా, రక్షణ చర్యలు లేకుండా విద్యాసంస్థలకు తరలిస్తున్నారు. వ్యాన్లలో భద్రత లేదని గ్రహించిన కొన్ని రాష్ట్రాలు వాటిని నిషేధించిన విషయం తెలిసిందే. అలాంటి వ్యాన్లు మాత్రం ఇక్కడ యథేచ్ఛగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మోటార్ వాహన చట్టం ప్రకారం నిబంధనల మేరకు వైట్ నెంబర్ ప్లేట్ మారుతి ఓమ్నీ, మెటాడోర్ వంటి వాహనాల్లో స్కూల్ పిల్లలను తరలించడం చేయకూడదనే విషయాన్ని అధికారులు సైతం విస్మరిస్తుండటం విశేషం.

### పన్ను ఎగొట్టి..

నగరంలో అనుమతులు లేకుండా తిరుగుతున్న వేలాది వ్యాన్ల వల్ల కార్మిక నాయకులకు కాసుల పంట పండుతుంది. ప్రతి మూడు నెలలోకాసారి పన్నులు చెల్లించడం, పర్మిట్, లైసెన్స్‌లు లేని డ్రైవర్, అదనపు సీట్ల బిగింపు నుంచి రవాణా అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పి కొంతమంది కార్మిక నాయకులు వారి తరపున వకాల్తా పుచ్చుకొని కొందరు అధికారులతో రాయబారం నడుపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

### పరిమితికి మించి..!

,16 సీట్ల వ్యాన్లలో 40 మందికి పైగా తరలిస్తున్నారు. విద్యార్థులను తరలిస్తున్న వాహనాలకు అత్యవసర ద్వారం ఉండాలి. కానీ ఐదుగురు కూర్చోవాల్సిన వ్యాన్లలో 15 మంది వరకు ఎక్కించడం, వాటికి కనీసం పూర్తిస్థాయిలో గాలిని అందించే కిటికీలు లేకపోవడం శోచనీయం. అసలే తక్కువ ఎత్తులో ఉండే వ్యాన్లలో ఎండ వేడిమి ఉంటుంది. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో విద్యార్థులు ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారని కొందరు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ ఆదాయానికి గండి..

విద్యార్థులను తరలించే ఎలాంటి వాహనమైనా కేంద్ర వాహన చట్టం ప్రకారం సంబంధిత విద్యాసంస్థ అనుమతి ఉండాలి. దాని ఆధారంగా రవాణా శాఖ నుంచి అనుమతి పొందాలి.ఆర్టీఏ నిబంధనల ప్రకారం విద్యా సంస్థ వాహనానికి ప్రత్యేకంగా పసుపు రంగు వేయాలి. స్కూల్ యాజమాన్యం, రవాణా శాఖ అనుమతి పొందిన తర్వాత ఆ విద్యా సంస్థ పేరు, రిజిస్ట్రేషన్ నంబర్, చిరునామా, ఫోన్ నంబర్‌తో పూర్తి వివరాలు వ్యాన్‌పై కనిపించేలా రాయాలి. నిబంధనల ప్రకారం వ్యాన్ యజమానులు ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఆర్టీఏ నిబంధనల ప్రకారం నిర్ణయించిన సీట్లకు ఇన్సూరెన్స్ చెల్లించాలి.ఏడు సీట్లు దాటినా వాహనం నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి పన్ను చెల్లించాలి. కానీ నగరంలో తిరుగుతున్న వ్యాన్లలో ఎన్ని సీట్లు బిగిస్తున్నా ఒక్క రూపాయి చెల్లించకుండానే యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాయి.

## బాలింత చితాభస్మంలో కత్తెర..

- అంత్యక్రియలు పూర్తయ్యాక బూడిదలో గుర్తింపు

**టి మీడియా, జూన్ 19,గుండాల:**



ప్రసవ వేదనతో ఆస్పత్రికి వస్తే.. నిర్లక్ష్యంగా చికిత్స చేసి తల్లీబిడ్డలను పొట్టనబెట్టుకున్న కేసు తాజాగా మరో కీలక మలుపు తిరిగింది. అదే రోజు మృతురాలికి పుట్టెడు దుఃఖంతో బంధువులు అంత్యక్రియలు నిర్వహించగా బాలింత చితాభస్మంలో కత్తెర ప్రత్యక్షమవడంతో అంతా షాకయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శంభూనిగూడెం గ్రామంలో ఈ దారుణ ఘటన వెలుగు చూసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం శంభూనిగూడెం గ్రామానికి చెందిన గర్భిణి చాట్ల వనజ (21)కు జూన్ 13 (ఆదివారం)న పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను గుండాల ప్రభుత్వ ఆస్పత్రికి ప్రసవం కోసం తీసుకువచ్చారు. అక్కడ డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో స్టాఫ్ నర్సు సాధారణ ప్రసవం చేసింది. పుట్టిన ఆడశిశువుకు చలనం లేకపోవడంతో ఇల్లెందు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు. ఇక వనజకు తీవ్ర రక్తస్రావం అవుతుండటంతో ఖమ్మం తరలిస్తున్న సమయంలో మార్గం

3లో...


## అమెరికాకు అంగన్వాడీ టీచర్

- పిల్లల ఆలనా పాలన చూస్తున్న ఆయా..
- మొదటిసారి ఆరు నెలలు వెళ్లొచ్చి మరోసారి వెళ్లిన వైనం

3లో...







## గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి


- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**టి మీడియా, జూన్ 19, ఖమ్మం రూరల్:**



మండల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా, నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి లో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవనం, అకాడమిక్ బ్లాక్ నిర్మాణాల

2లో...

# సాధారణ ప్రసవాలు పెంచేందుకు చర్యలు

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**టీ మీడియా, జూన్ 19 తిరుమలాయపాలెం:**

ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ థియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వైద్యులు, సిబ్బంది



సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గడువు లోపు అభివృద్ధి పనులు పూర్తి

**మొదటి పేజీ తరువాయి...**

పనుల పురోగతిని పరిశీలించారు. కార్మికులను పెంచి అనుసంధానంగా పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పొన్నేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ, పనుల నాణ్యతను, భవనాల నమునా మ్యాప్ లను పర్యవేక్షించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, ప్రణాళిక ప్రకారం 4 జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు, వెయిటింగ్ హాల్, అకాడమిక్ బ్లాక్ భవనాల నిర్మాణంకు కార్మికులకు అత్యధికంగా పెంచి, పనులను త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూలి ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి కోర్సులను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కూల్ పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల విద్యార్థులకు మంచి విద్య అవకాశాలు అందుతాయని తెలిపారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

- **కమిషనర్ కె.శివకుమార్ నాయుడు**

**టి మీడియా, జూన్ 19, అశ్వాపురం :**

జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అశ్వాపురం మండలంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి పంప్ హౌస్ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం బీజీ కొత్తూరులోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి పంప్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్తో కలిసి భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారుఈ సందర్భంగా జిల్లాలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, అటవీ అనుమతులు, సర్వే పనులు, కోర్టు కేసుల పురోగతిపై ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవార్డుల జారీ మరియు పరిహారం చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.



సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్--1 కింద 1,522 ఎకరాల భూసేకరణకు గాను మొత్తం అవార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఫేజ్--2లో 2,365 ఎకరాలకు అవార్డులు జారీ చేసి భూనిర్వాసితులకు పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. ఫేజ్--3లో 1,621 ఎకరాలకు గాను 1,350 ఎకరాలకు అవార్డులు జారీ చేయగా, 903 ఎకరాలకు పరిహారం చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించి ప్రభుత్వ నిధులు అందిన వెంటనే పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు--1, 2, 6లకు సంబంధించిన భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు. అలాగే సీతమ్మసాగర్ బహుళార్ధక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కమిషనర్కు వివరించారు. భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎస్డీఎల్సీలు రవీంద్రనాథ్, వెంకట్రావు, మండల తహసీల్దార్లు, భూసేకరణ విభాగ అధికారులు రమేష్, యాసీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ

- **మంత్రి పొంగులేటి కార్యాలయంలోజన్మదిన వేడుకలు**

**టి మీడియా, జూన్ 19,ఖమ్మం :**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకట్‌కృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో అక్షరాభ్యాస వేడుకలు

**టి మీడియా, జూన్ 19,ఖమ్మం రూరల్:**



ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేటలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట అనే పేరుతో ఐసీడీఎస్ సిబ్బంది అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం రూరల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని జలగం నగర్ సెక్టార్ యందు గల నాయుడుపేట అంగన్‌వాడీ 2 కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపాలిటీ కౌన్సిలర్ కడవ నవీన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాలతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులకు ప్రైవేట్ కాన్వెంట్ల కంటే అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఆంగ్ల బోధనతో పాటు, సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరేళ్ల లోపు పిల్లలందరూ అంగన్‌వాడీ కేంద్రంలో నమోదు కావాలని, గర్భిణీలు, బాలింతలు విధిగా కేంద్రాలకు వచ్చి సేవలు పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి సరోజిని, సరిత, దుర్గారాణి, ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



# గృహ నిర్భందంలో ఆదివాసీ నాయకులు

**టీ మీడియా, జూన్19, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ఏటూరునాగారంలో జరుగుతున్న భూ వివాదంలో ఆదివాసీలకు అండగా వెళ్లకుండా ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహ మూర్తి ని బయటకు రాకుండా పోలీసులు గత రెండు రోజులుగా కట్టు దిట్ట మైన గృహ నిర్భంధం చేశారు. ఈ సందర్భంగా ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహ మూర్తి మాట్లాడుతూ ఏజెన్సీ లో చట్టాలను అమలు చేయలేక ఇరు వర్గాల మధ్య సమస్య అంటూ ప్రజల్ని త్రప్పు తోవ పట్టించేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. ఆదివాసీల కిడ్నాప్ ని ఖండిస్తూ వారికీ మద్దతూ తెలిపిన కొరస నరసింహ మూర్తి ని తన ఇంట్లోనే గత రెండు రోజులుగా హౌస్ అరెస్టు చేశారని తెలిపారు. సర్వే నెం. 209లో వలస గిరిజనేతరుల కబ్జా లో ఉన్న ప్రభుత్వ భూములను ఆదివాసీలకు పంచాలని ఆదివాసీ మహిళలు ఆందోళన చేస్తూ ఉంటే వారిని అర్థ రాత్రి కిడ్నాప్ చేసి కిరాయి గుండాల లాగా పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీలకు రాజ్యాంగం ఇచ్చిన చట్టాలు, హక్కులు, అన్ని వలస గిరిజనేతరుల చేత హరించ బడుతున్నాయని అన్నారు.

## నూతన జేసీబీని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**టి మీడియా, జూన్ 19,మధిర:**



మధిర పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సామినేని సుజాత పేర్కొన్నారు. నగర అభివృద్ధి పథకంలో భాగంగా మున్సిపాలిటీకి నూతనంగా మంజూరైన జేసీబీ (వాహనాన్ని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీసామినేని సుజాత రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ... పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీల పూడికతీత, రహదారుల మరమ్మతులు మరియు ఇతర అత్యవసర అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసేందుకు ఈ నూతన జేసీబీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.వార్డు కౌన్సిలర్లు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి.

- **పాయం వెంకయ్య..**

**టీ.మీడియా,జూన్19,చింతూరు:**



ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని బిజెపి యస్ టీ రాష్ట్ర మోర్చా నాయకులు పాయం వెంకయ్య అన్నారు. ఈ మేరకు ఒటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.చెడును ఓడించి . మంచిని గెలిపించేది ఓటు అనే ఆయుధమని ప్రజలు అందరు కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల నుండి జులై పదిహేను వరకు ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రజలు. రాజకీయాపార్టీలు స్వచ్చందంగా పాల్గొని జయప్రదం చేయాలనీ బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం. వెంకయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం కూనవరం మండలం లోని 315.314.నెంబర్ గల పెదర్కూర్. అభిచర్ల గ్రామాలలో ఓటర్ నమోదు కార్యక్రమం లొ స్థానిక బి ఎల్ ఓ అధికారులు అయిన.. పైదా రాజారావు. ఊర్మా. వినోద్ లతో ఓటరు నమోదు కార్యక్రమం లొ పాల్గొని. స్థానికులతో మాట్లాడుతూ ఓటు లేని మనిషి కి విలువలేదని. ఓటు అనే ఆయుధం తో అభివృని సాధించ వచ్చాన్నారు.. ఈ కార్యక్రమం లొ బిజెపి నాయకులు మినప. శ్రీను. పాయంజోగారావు. వైసీపీ నాయకులు ఆసు. అప్పారావు. ఏడుకొండలు. ప్రజలు పాల్గొన్నారు.

## బాలింత చితాభస్మంలో కత్తెర..

(మొదటి పేజీ తరువాయి...)

మధ్యలో ఆమె కూడా మృతి చెందింది. దీంతో చేసేదిలేక అదే రోజు సాయంత్రం (సోమవారం) బంధువులు వనజ, ఆమె బిడ్డ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. కర్మకాండల్లో భాగంగా గురువారం ఉదయం అక్కడకు చేరుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులకు బాలింత చితాభస్మంలో శస్త్రచికిత్సల్లో ఉపయోగించే కత్తెర కనిపించడంతో కుటుంబ సభ్యుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మృతురాలికి సాధారణ ప్రసవమే అయిందని, రక్తస్రావం జరగడంతో మృతి చెందిందని వైద్యులు చెబుతుండగా కత్తెర ఎలా వచ్చిందని నిలదీస్తున్నారు. రక్తస్రావాన్ని ఆపేందుకు కత్తెర సాయంతో దూది పెట్టే క్రమంలో కత్తెర మర్చిపోయారా అనే సందేహాలు నెలకొన్నాయి. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తల్లీబిడ్డలు మరణించారనేందుకు ఇదే సాక్ష్యమని గుండెలు బాదుకున్నారు. తల్లి, పుట్టిన శిశువు మృతి ఘటనలో గుండాల వైద్యాధికారి సుదీప్‌ను వివరణ కోరగా మృతురాలికి సాధారణ ప్రసవమే అయిందని, కత్తెర ఎలా వచ్చిందో తెలియదని అన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఐవీఎఉకు ఫిర్యాదు చేయగా సుదీప్‌ను సస్పెండ్ చేస్తూ అధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- **రేవంత్ రెడ్డికి పాలాభిషేకం**

**టీ మీడియా జూన్ 19 కామేపల్లి:**



రాహుల్ గాంది అని వారి కుటుంబం చేసిన త్యాగం ఎన్నటికీ ఈ దేశం మరిచిపోదని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, తోటకూరి శివయ్య లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాం నాయక్, సర్పంచులు ధరావత్ అనురాధ లకావత్ సునీత, భాష, రెడ్డి, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఏఎంసి డైరెక్టర్ గబ్రు నాయక్, గుగులోతు రవి, పండగ కోటి,నరాటి చంద్రావు, కోటయ్య సత్తి వీరబాబు, కొమ్మినేని శ్రీనివాసరావు, ,పాటిబండ్ల ప్రసాద్,బొడ్డు లక్ష్మి నారాయణ,చల్ల మల్లయ్య, బాధావత్ నాగరాజు శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, కాట్రాల వీరబాబు, సత్తిరెడ్డి ఇమ్మడి రామనాథం, ఉప్పగండ్ల వీరభద్రరావు, అయితనబోయిన విఠల్, మొగిలి శ్రీను, బుచ్చయ్య లాల, మున్నా, సన్నీ, రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వివోఏల ప్రమాదంపై పీఓ నిర్లక్ష్య వైఖరి

- **సీఐటీయూ జిల్లా కమిటీ**

**టీ.మీడియా,జూన్19,చింతూరు:**

ప్రభుత్వ అధికారిక విధి నిర్వహణలో భాగంగా యోగ సాధన కార్యక్రమంలోఫోర్ బే క్యాంపు లో పాల్గొని తిరుగుప్రయాణంలో ప్రమాదానికి గురైన వీఓఏల పట్ల చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రదర్శించిన నిర్లక్ష్య, బాధ్యతారహిత తీరు పట్ల వైఖరిని సిఐటియు పోలవరం జిల్లా కార్యదర్శి పల్లపు.వెంకట్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొడియం లక్ష్మన్ తీవ్రంగా ఖండించారు. మానవతా దృక్పథంతో స్పందించాల్సిన అధికారి, కార్మికుల ప్రాణాలను కించపరిచేలా మాట్లాడటం అత్యంత శోచనీయం.మోతుగూడెం లోని పొర్బాయ్ డాం వద్ద ప్రభుత్వం నిర్వహించిన యోగ సాధన ముగించుకుని ద్విచక్ర వాహనంపై వస్తున్న చింతూరు మండలానికి చెందిన వివోఏలు గొర్రె చిన్నయ్య (గూడూరు), ఉయక నాగమణి



(తుల్లగొండ) మార్గమధ్యంలో కోతులు బైక్‌పై దూకడం వల్ల తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. విధి నిర్వహణలో భాగంగానే వారు ఈ ప్రయాణం చేశారు.గాయపడిన వివోఏలకు న్యాయం చేయాలని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వివోఏల సంఘం ప్రతినిధులు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ప్రయాణ అలవెన్సులు, ప్రమాద బీమా కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనీ ఆయన అన్నారు.ఒక ఐఏఎస్/ అధికారి ప్రజల, ఉద్యోగుల ప్రాణాలకు రక్షణగా నిలవాలే తప్ప, ఇలాంటి సున్నితమైన అంశాలను తేలికగా తీసిపారేయడం సివిల్ సర్వీసెస్ ప్రవర్తనా నియమావళికి పూర్తి విరుద్ధం అన్నారు. తక్షణమే పూర్తి ఉచిత మెరుగైన వైద్య సహాయం అందించాల నీ,విధి నిర్వహణలో ప్రమాదం జరిగినందున వారికి ప్రత్యేక సెలవులతో కూడిన వేతనం అందించాలి. బాధ్యతారహితంగా మాట్లాడిన ఐటీడీఏ పీఓ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలనీ ఆయన డిమాండ్ చేశారు.తక్షణమే న్యాయం చేయకపోతే, సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, హెచ్చరించారు.ప్రమాదానికి గురైన వివోఏ లను సందర్శించిన వారిలో లక్ష్మయ్య, రత్తయ్య, రమేష్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాకు అంగన్వాడీ టీచర్

- **పిల్లల ఆలనా పాలన చూస్తున్న ఆయా..**
- **మొదటిసారి ఆరు నెలలు వెళ్లొచ్చి మరోసారి వెళ్లిన వైనం**

**టీ మీడియా, జూన్ 19, మధిర:**

బాలింతలకు చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించటమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడీ కేంద్రాలు కొన్ని గ్రామాల్లో అంగట్లోనే ఆగిపోతున్నాయి అని చెప్పటానికి ఖమ్మం జిల్లా మధిర మండలం నిదానపురం అంగన్వాడి సెంటర్ 3 సెంటర్ అని చెప్పవచ్చు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజిక వర్గం కేద్రం. కు చెందిన అంగన్వాడీ కేంద్రం కావడం గమనార్హం.
ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చకుండా, పిల్లలను పట్టించుకోకుండా తన పలుకుబడితో అమెరికా వెళ్లి ఆరు నెలల పాటు అక్కడ సొంత పనులు చూసుకొని వచ్చి మరోసారి అమెరికా వెళ్ళిన వైనం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధిర మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో అంగన్వాడి సెంటర్ 3 పనిచేస్తున్న టీచర్
2-5-2025 నుండి 20-10-25 వరకు ఒకసారి సెలవు పెట్టి సరిగా సెంటర్ ను నడపకుండా వెళ్లిపోయారు. మరోసారి 28-5-2026 నుండి 28-10-2026 వరకు సెలవు పై అమెరికా వెళ్లారు. ఈ విధంగా తరచుగా దీర్ఘకాలిక సెలవులు పెడుతూ సెంటర్ ను పట్టించుకోకపోవడంతో అదే సెంటర్లో పనిచేస్తున్న ఆయానే దగ్గర ఉండి పిల్లలను చూస్తున్న పరిస్థితి నెలకొంది. పలుమార్లు గ్రామస్తులు హెచ్చరించినప్పటికీ కూడా లెక్కచేయకుండా పిల్లలను పట్టించుకోకుండా సెంటర్ కు వెళ్లకుండా ఉంటున్నారని ఇంకా ఎంతకాలం ఈ విధంగా దీర్ఘకాలిక సెలవలపెడుతూ సెంటర్ ను నడుపుతారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీర్ఘకాలిక సెలవులు పెట్టే టీచర్ మాకెందుకు స్థానికంగా ఉండి పిల్లల ఆలనా పాలన చూసుకొని బాలింతలకు పసిపిల్లలకు పౌష్టికార ఆహారం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతూ దీనిపై జిల్లా కలెక్టర్ ను కూడా కలిసి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించిన సంబంధిత అధికారులు ఈ విషయంపై తాత్సారం చేస్తూ ఉన్నారే తప్ప సరైన చర్యలు తీసుకోవట్లేదు అని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు ఈ విషయమై దృష్టి సారించి నిదానపురం అంగనవాడి సెంటర్ 3లి టీచర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య**
- **బాణాపురంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**

**టీ మీడియా, జూన్ 19 , ముదిగొండ**

భారత దేశ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి, భావితరాల కాబోయే ప్రధానమంత్రి మన భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకులు గౌరవనీయులు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య అన్నారు. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా శుక్రవారం ముదిగొండ మండలం



బాణాపురం గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉన్నపూర్ణ చంద్రరావు, ఉపాధ్యక్షులు సేలం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడి పూడి బుచ్చి రామయ్య, బానాపురం జోన్ ఇంచార్జ్ పలపాటి కృష్ణ హాజరై మాట్లాడారు. కాబోయే భారతదేశానికి భావి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ గుండా వెంకటప్పయ్య, మండల నాయకులు ఫస్ట్ జోన్ ఇంచార్జి భూక్య ధర్మానాయక్, ఇంచార్జి పిల్లొట్ల రాఘవ్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వల్లూరి భద్రారెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షులు గుడెసాయిబ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, బాణాపురం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 8.69 కోట్ల పనులకు కౌన్సిల్ గ్రీన్‌సిగ్నల్

**టి మీడియా, జూన్19, ఖమ్మం రూరల్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఛైర్‌పర్సన్ పోకబత్తిని అనిత అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, విద్యుత్ నిర్వహణ, బడ్జెట్ కేటాయింపులు, పరిపాలనా అంశాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.సమావేశ అజెండాలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో వీధి లైట్ల నిర్వహణ, ఎల్ఈడి బల్బులు, సంబంధిత పరికరాల



కొనుగోలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. అలాగే ఇంజినీరింగ్ విభాగానికి అవసరమైన పరికరాల కొనుగోలు అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకున్నారు.అదేవిధంగా పలు వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన వ్యయ ప్రతిపాదనలను ఆమోదించారు. మున్సిపల్ పరిధిలో చేపట్టనున్న సివిల్ పనులు, విద్యుత్ విభాగానికి సంబంధించిన బిల్లుల చెల్లింపులు, కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనాలు, బడ్జెట్ అంశాలపై కూడా చర్చించారు.అలాగే వివిధ పనులకు పరిపాలనా అనుమతులు, టెండర్ల అంశాలపై కౌన్సిల్ తుది నిర్ణయాలు తీసుకుంది. సమావేశంలో ఆమోదించిన ప్రతిపాదనలు, అభివృద్ధి కార్యక్రమాల మొత్తం విలువ సుమారు రూ.8.69 కోట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు శ్రీధర్ రెడ్డి, రఘు , కౌన్సిలర్లు పాల్గొన్నారు.